తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
13 జూన్ 2025
పేజీలు : 08
Follow :



జూబ్లీహిల్స్ సర్కిల్ - 18 సెక్షన్ ఆఫీసర్ సుధాకర్

బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12, ఎమ్మెల్యే కాలనీ జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ భవనం

జూబ్లీహిల్స్ సర్కిల్ - 18 ఏసిపి శ్రీనివాస్

- ఫోన్లు సైలెంట్.. కరప్షన్ వయెలెంట్
- ఎప్పుడు చూసినా ఖాళీ కుర్చీలే దర్శనం.. ప్రజల సేవకు దూరం దూరం
- జూబ్లీహిల్స్ సర్కిల్ ఏసీపీ శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ సుధాకర్‌ల అవినీతి బాగోతాలు చూద్దము రారండి..!
- అక్రమ సంపాదన వాటాలేసుకుని మరీ పంచుకుంటున్న ప్రభుత్వాధికారులు
- ముగ్గురు ప్రైవేటు సైన్యంతో అడ్డగోలుగా వసూళ్ల దందా




జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 46, ప్లాట్ నెంబర్ 895/ఏ పాత భవనంపైన జిహెచ్ఎంఎ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా నిర్మిస్తున్న రెండంతస్తుల భవనరి

## టౌన్ ప్లానింగ్ ఇద్దరూ.. ఇద్దరే

# తోడు దొంగలు!!

## జిహెచ్ఎంసీ సర్కిల్ 18లో నీకెంత... నాకెంత..?

**జూబ్లీహిల్స్ సర్కిల్-18లో అక్రమ నిర్మాణాల దందా టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ సుధాకర్ పుణ్యమా అని మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతోంది. తమ జేబులు నిండుతున్నాయన్న ఆనందమే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఖజానాకు గండి పడుతుందన్న బాధ కనుచూపు మేరలో లేకుండా వ్యవహరిస్తున్న ఈ ఇద్దరు అధికారుల బాగోతాలు అంతాఇంతా కాదు. సొంత సంపాదనపై ఉన్న ఉన్న శ్రద్ధ జిహెచ్ఎంసి ఆదాయాన్ని ఎలా పెంచాలన్న దానిపై ఇసుమంత ఆలోచన లేకపోయింది. జిహెచ్ఎంసికి పరిమిషన్ల రూపేనా, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ఫీజు రూపేనా, టిడిఆర్ రూపేనా అందాల్సిన ఆదాయం ఒకవైపు ఆవిరైపోతోంది. ఐనా.. ఏసీపీ శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ సుధాకర్‌లకు ఇవేమీ పట్టడం లేదు. అవినీతి జబ్బు పట్టుకున్న ఈ ఇద్దరి ప్రభుత్వ అధికారులకు కన్నతల్లి లాంటి జీహెచ్ఎంసికి భారీగా గండిపడుతోందన్న సోయి ఏమాత్రం లేకుండా ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.**



రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని.. కమర్షియల్‌గా రూపుదిద్దుకుంటున్న భవనం



బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, యాష్ లే ఫర్నిచర్ గోదాం దగ్గర అనుమతి లేకుండా అదనపు అంతస్తులు

**ఖైరతాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :**

సర్కిల్-18లో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, షేక్‌పేట్‌లలో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పదుల సంఖ్యల్లో ప్రతి నిత్యం కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేటట్లు తిరుగుతున్న ఫిర్యాదుదారుల మాటలను పెడచెవిన పెడుతున్నవారు.. అక్రమ నిర్మాణదారులకు ప్రధాన సలహాదారులుగా అధికారులే వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఖజానాకు భారీగా గండి కొడుతూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు సవాళ్లు విసురుతూ.. స్టేట్ విజిలెన్స్ అధికారులంటే "ఐడోంట్ కేర్" అంటున్నారు. జీహెచ్ఎంసీలోని ఉన్నతాధికారుల చెవుల్లో పూలుపెడుతూ రోజులు గడిపేయడంలో ఆరితేరిన సిద్ధహస్తుల్లాగా.. జీహెచ్ఎంసీ పరువును బజారుకీడుస్తున్నారు. జిహెచ్ఎంసి ఖజానాకు భారీగా గండికొట్టేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్‌లాగా వ్యవహరించాల్సింది పోయి ముగ్గురు ప్రైవేట్ సైన్యాన్ని అక్రమ వసూళ్ల కోసం నియమించుకొని మరీ జిహెచ్ఎంసి నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. అవినీతి నిరోధక శాఖకు దొరకకుండా అక్రమ వసూళ్లను ఈ ప్రైవేట్ ముగ్గురు వ్యక్తుల ద్వారా సేకరిస్తున్నారంటే ఎవ్వరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. అక్రమ నిర్మాణదారులు పడేస్తున్న కాసులకు కక్కుర్తికి ఫిర్యాదుదారులకు చుక్కలు చూపిస్తూ జిహెచ్ఎంసి సర్కిల్ - 18లో ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా వీరిద్దరి వ్యవహారం సాగుతుందన్నది జగమెరిగిన సత్యం. కొసమెరుపు ఏంటంటే.. ఇప్పటివరకు జిహెచ్ఎంసిలోని ఉన్నతాధికా రులు వీరికి అన్ని అక్రమ నిర్మాణాల విషయంలో మెమోలు జారీచేయకుండా చూసిచూడనట్టు వ్యవహరించడం..! ఇదే అదనుగా వారు చేస్తున్న అవినీతి అక్రమాలకు అడ్డుఅదుపూ లేకుండా పోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారుల ఒదరూ త్వరితగతిన స్పందించి ఈ బకాసురుల అవినీతి అక్రమ బాగోతాలపై దృష్టి సారించాలి. అంతటితో ఆగకుండా శాఖాపరమైన విచారణకు ఆదేశాలు జారీచేసి జీహెచ్ఎంసీలో అడ్డదారులకు చోటులేదనే సందేశాన్ని, సంకేతాన్ని ఇవ్వాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు.



# సంకల్పంతో సహకారం - ప్రొఫెషనల్ మీట్

**11 సంవత్సరాల మోదీ పాలనలో భారత అభివృద్ధి" పై విలేకరుల సమావేశం**

**హయత్‌నగర్, జూన్ 12 (జనం సాక్షి):** బీజేపీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాల పాలనను పురస్కరించుకొని "సంకల్పంతో సహకారం – ప్రొఫెషనల్ మీట్" పేరుతో విలేకరుల సమావేశం రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బంగారు శృతి మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం, యువతకు ఉద్యోగావకాశాల కల్పన వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులతో భారత్ ప్రపంచంలో గౌరవనీయ స్థానాన్ని సంపాదించింది," అని కొనియాడారు. సోలంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా ప్రజలు మోదీ పాలనపై అపార నమ్మకం కలిగి ఉన్నారు. కేంద్ర పథకాల అమలులో పారదర్శకత, వేగం, సమర్థత స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణలో బీజేపీ బలపడుతోంది, త్వరలో ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం," అని పేర్కొన్నారు. వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "11 ఏళ్ల మోదీ పాలనలో సామాన్యుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎన్. ఆదినారాయణ రెడ్డి, కో-కన్వీనర్ కొప్పర శ్యామల, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందికొండ గీతారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు చేరాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు, జూన్ 12 (జనం సాక్షి):** సంక్షేమ పథకాలు పేదలకు చేరాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. గురువారం తాండూరు పట్టణంలోని వీరశైవ సమాజం ఫంక్షన్ హాల్‌లో తాండూరు మండలానికి చెందిన 618 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు, ముఖ్యంగా మహిళలు, ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే, "ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతోంది. నేను ఎన్నికల్లో గెలిచిన రోజు ఆనందం కంటే, ఈ రోజు ఇంతమంది మహిళా సోదరీమణులకు అన్నలా, తమ్ముడిలా ఇళ్లు ఇవ్వడం గొప్ప సంతోషం. ఇది దేవుడిచ్చిన అదృష్టంగా భావించాలి," అని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని చెప్పి, 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శించారు. "నియోజకవర్గంలో ఇళ్లు లేని వారు ఎవరూ ఉండకూడదనేదే నా లక్ష్యం. ముఖ్యమంత్రి మనకు దగ్గరగా ఉన్నారు, ఎక్కువ ఇళ్లను తెచ్చేందుకు కృషి చేస్తున్నాం," అని తెలిపారు. తాండూరులో సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు పేదలకు చేరడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ అరెస్ట్

- ఉత్తరప్రదేశ్ నుంచి వికారాబాద్‌కు తరలింపు
- నిందితుడుపై 300కు పైగా కేసులు నమోదు
- నాన్- బెయిలబుల్ వారెంట్ జారీ



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి):** సుదీర్ఘకాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్న అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ నందులాల్ రాజ్ బార్‌ను అరెస్ట్ చేసినట్లు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుడిపై 300కి పైగా కేసులు నమోదైనట్లు, ఉత్తరప్రదేశ్‌లో చాకచక్యంగా అతడిని పట్టుకున్న నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ బృందాన్ని జిల్లా ఎస్పీ తమ కార్యాలయంలో అభినందించారు. నిందితుడు నందులాల్ రాజ్ బార్ (35), చెన్నైలో గ్యాస్ వెల్డర్‌గా నివసిస్తూ, ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్ జిల్లా, బిలాదియా గుంజన్ గ్రామానికి చెందినవాడు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతూ, నిర్మానుష్య ప్రాంతాలలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి విలువైన కాపర్ వైర్లు, ఆయిల్‌ను దొంగిలించి, ఇతర రాష్ట్రాలలో విక్రయించి సొమ్ము చేసుకునేవాడు. వికారాబాద్‌తో పాటు పొరుగు జిల్లాలలో రైతులు, విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం కలిగించిన ఈ నిందితుడు పోలీసులకు సవాలుగా మారాడు.

వికారాబాద్ జిల్లాలో 30కి పైగా ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం కేసుల్లో నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. 2020-21లో నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10కి పైగా కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లిన ఇతడు, బెయిల్‌పై విడుదలైన తర్వాత వికారాబాద్ JFCM కోర్టు విచారణకు హాజరు కాకుండా పరారీలో ఉన్నాడు. న్యాయస్థానం ఆదేశాల మేరకు, ఎస్పీ నారాయణ రెడ్డి పర్యవేక్షణలో నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పడింది. పక్కా సమాచారంతో ఉత్తరప్రదేశ్‌లోని అతడి స్వస్థలంలో వారం రోజుల పాటు నిఘా పెట్టి, స్థానిక సవాళ్లను అధిగమించి, చాకచక్యంగా అతడిని అదుపులోకి తీసుకున్నారు.

ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ బృందాన్ని ఎస్పీ నారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "రైతుల జీవనాధారమైన విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే ట్రాన్స్‌ఫార్మర్ దొంగలను ఎట్టి పరిస్థితిలోనూ వదిలిపెట్టం. ఎంత దూరంలో ఉన్నా, ఎంత కాలం తప్పించుకున్నా, చట్టం నుంచి తప్పించుకోలేరని ఈ అరెస్ట్ నిరూపిస్తోంది. నవాబ్‌పేట్ పోలీసుల కృషి, అంకితభావం ప్రశంసనీయం," అని తెలిపారు.

వికారాబాద్ జిల్లాలో నమోదైన కేసులు: నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్: 10, కోట్‌పల్లి పోలీస్ స్టేషన్: 16, మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్: 3, ధరూర్ పోలీస్ స్టేషన్: 1, బంట్వారం పోలీస్ స్టేషన్: 1, మొత్తం: 31 కేసులు

వికారాబాద్‌తో పాటు సంగారెడ్డి, సైబరాబాద్, నల్గొండ, నిజామాబాద్, సూర్యాపేట, మహబూబ్‌నగర్ జిల్లాలలో 300కి పైగా ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని వికారాబాద్ కోర్టులో హాజరుపరచి, చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. ఈ ముఠాలోని ఇతర సభ్యులను కూడా అరెస్ట్ చేసే ప్రక్రియ జరుగుతోందని ఎస్పీ వెల్లడించారు. ఈ అరెస్టులో నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్స్ మైపాల్ రెడ్డి, బాస్కర్ రాథోడ్, పోలీస్ కానిస్టేబుల్స్ రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంచొద్దంటూ వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య

# ఐకాస ప్రతినిధులు ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి



**రాజేంద్రనగర్, జూన్ 12 (జనం సాక్షి):** ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసును పెంచవద్దని కోరుతూ వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య ఐకాస ప్రతి నిధులు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యా లయంలో జరిగిన ఫౌండేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐకాస ప్రతిని ధులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఉస్మానియా, కాకతీయ వంటి సాంప్రదాయ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ల విరమణ వయసును పెంచు తూ నిర్ణయం తీసుకుందని, అయితే వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య వంటి సాంకేతిక విశ్వవిద్యాల యాలకు ఈ జీవో వర్తించదని ఉన్నత విద్యాశాఖ స్పష్టం చేసిందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని తాము స్వాగతించినట్లు వారు పేర్కొన్నారు. ఎందుకంటే, ఒక్క వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనే దాదాపు 150 మందికి పైగా ప్రొఫెసర్లు ఉన్నారని, ఇది సుమారు పది సాంప్రదాయ విశ్వవిద్యాలయాల్లోని ప్రొఫెసర్ల సంఖ్యకు సమానమని వివరించారు. విద్యార్థుల నిష్పత్తితో పోల్చితే, ఈ విశ్వవిద్యాల యాల్లో ప్రొఫెసర్ల సంఖ్య ఇప్పటికే ఎక్కువగా ఉందని, అందువల్ల విరమణ వయసును పెంచాల్సిన అవసరం లేదని ప్రభుత్వం గతంలోనే స్పష్టం చేసిందని అన్నారు. అయినప్ప టికీ, కొందరు ప్రొఫెసర్లు ప్రతి నెల రిటైర్ అయ్యే వారు ఈ అంశాన్ని లేవనెత్తి, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వినతిపత్రాలు సమర్పిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కోదండరాం విశ్వవిద్యాల యంలో పనిచేసిన అనుభవంతో పాటు, ప్రస్తుతం ఎమ్మెల్సీ హోదాలో ఉన్నందున, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కోసం ఈ మూడు విశ్వవిద్యా ల యాల్లో నోటిఫికేషన్లు తక్షణం విడుదల చేయా లని, ప్రొఫెసర్ల విరమణ వయసును పెంచకుండా ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కాటం శ్రీధర్, రాజ్ కుమార్ నాయక్, కవి రాజు, శంకర్ నాయక్, లోకేష్, రాజేష్ తదితరులు ఉన్నారు.

# జుంటుపల్లి రైతులకు న్యాయం చేయాలి

- రైతులతో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు.
- రైతులకు అన్యాయం జరిగితే ఆందోళనలు.
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్.



**తాండూరు జూన్ 12(జనంసాక్షి) :** వరి కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ఇష్టరాజ్యాంగ వ్యవహరి స్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ తప్పు పట్టారు. గురువారం జంటుపల్లి రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి ఆయన రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్. అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ల లింగ్యానాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి వారం రోజుల్లో రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ రైతుల పంటలను అడ్డికి పావు శేరు లెక్కనే కొంటున్నారని మండిపడ్డారు.

తరుగు పేరుతో రైతులను మోసం చేస్తూ 41 కీలోలకు కాంట పెట్టడానికి బదులు 43 కిలోలు తీసుకోవడమే కాకుండా రైస్ మిల్లర్లు సైతం 50 బస్తాలు ఉన్న రైతు దగ్గర రెండు బస్తాలు, 70 బస్తాలు ఉంటే 3 బస్తాలు, 100 బస్తాలకు 5 బస్తాలు, 150 బస్తాలకు 8 బస్తాలు కట్ చేస్తూ రైతులకు తీవ్ర నష్టం చేయడం సరికాదని బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. మాది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల బాధలు కనిపించడం లేదా అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా జంటుపల్లి రైతులకు వారం రోజుల్లో న్యాయం జరగకపోతే బిఆర్ఎస్ పార్టీ తరుపున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంటుపల్లి బాధిత రైతులు రాంచందర్ శాంతప్ప గోవెర్దన్ గౌడ్ ఎండీ సోను గోవింద్ బీఆర్ఎస్ నాయకులు రవిశంకర్ సిద్దిఖ్ పాల్గొన్నారు.

## దేశాన్ని 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దేశంగా తీర్చిన ఘనత ప్రధాని మోడీ



**కాప్రా, జూన్12 (జనం సాక్షి ):** భారతదేశాన్ని ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దేశంగా తీర్చిదిద్దిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సి ఎస్ మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో కాప్రా ఎల్లారెడ్డి గూడా మల్లారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో 11 సంవత్సరాల "నరేంద్ర మోడీ గారి సుపరిపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు లో భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాడని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలను నేషనల్ హైవే లో రైల్వే నిర్మాణం, విమాన యనరంగం డిఫెన్స్, తో పాటు వ్యవసాయ రంగాన్ని కూడా అభివృద్ధి పరచిన ఘనత నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచంలో భారత్ దేశాన్ని నాలుగవ ఆర్థిక దేశంగా నీకు నా ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కరోనా వ్యాక్సిన్ ప్రపంచానికి అందజేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేనని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు సునీత యాదవ్, శ్రవణ్ కుమార్, బిజెపి నాయకులు మర్రి మోహన్ రెడ్డి, రమేష్ యాదవ్, సుడుగు మహేందర్ రెడ్డి, లక్ష్మణ్, నాదం,వినోద్, రజనీకాంత్ రెడ్డి,వంశరాజ్ రాజు,వీకే మహేష్, మీసాల చంద్రయ్య, సురేఖ, ప్రసన్న కుమారి పాల్గొన్నారు

# విద్యను అందించడం లక్ష్యంగా



**ఉప్పల్ జూన్ 12 (జనంసాక్షి):** 2025-26 విద్య సంవత్సరం ప్రారంభం మరియు బడిబాటను పునస్కరించు కొని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, చిల కనగర్ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫారంలను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్. ఈ సందర్భంగా శాసనస భ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి ఎంతోమంది మేదస్సు కలిగిన మేధావులను అందించినవి.అని ప్రభుత్వ పాఠ శాలలు విశాలమైన క్రీడా ప్రాంగణములను కలిగి మరియు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులను కలిగి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని మెరుగు పరుస్తున్నవి. అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు దేశంలో అత్యున్నత స్థాయి సర్వీస్ అయినా ఐఆఎస్ ఐపిఏస్‌లను సాధించిన వారు ఎందరో ఉన్నారు అని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పోటీ పరీక్షలలో అర్హత పొందిన సిబ్బంది ఉంటారు.మీరు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదల0తో ఏకాగ్రతతో చదివి అత్యున్నత స్థానాన్ని చేరు కోవాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాన్స్టెన్సీ ఇంచార్జ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు , బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టెస్ట్ బుక్స్ దుస్తుల పంపిణీ

- ఎంపీడీవో గ్యామా, ప్రధానోపాధ్యాయులు పాండు
- మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**దోమ జూన్ 12 (జనంసాక్షి):** పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందని ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్ అన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధా నోపా ధ్యాయులు పాండు కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సదుపాయాలను కల్పిస్తుంది అన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బోధన, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంతో పాటు తదితర సదుపాయం కల్పిస్తూ అందిం చేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అనుభవాగ్నిలైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తూ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్త పేట ఆనంద్, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, పశువుల డాక్టర్ సారంగి, జీడి లింగయ్య, చంద్రకాంత్, కొత్తపేట రాఘవేందర్, చాకలి మల్లయ్య, ఉపాధ్యా యుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సత్యనారాయణ

# జన్మదిన వేడుకలకు హాజరైన సిసిఎస్ ఎసిపి



**కుత్బుల్లాపూర్ జూన్ 12 (జనంసాక్షి) :** ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సత్యనారాయణ జన్మది న వేడుకలను జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుం నగర్‌లో హెల్పింగ్ ఆర్ట్స్ సొసైటీ సభ్యులు తోటే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అశోక చక్ర దివ్యాంగుల సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా అల్వాల్ సిసిఎస్ ఎసిపి కిరణ్ కుమార్, ఓయూ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీబీ సత్య నారాయణ మాట్లాడుతూ వృత్తిరీత్యా వైద్యులు అయినప్పటికీ సంఘ సేవ కార్యక్ర మాలలో తన వంతు పాత్ర చురుకుగా పోషిస్తున్న సత్యనారాయణను కొనియా డారు. 80 ఏళ్ల వయసులో సంఘ సేవ కార్యక్రమాలకు నిత్యం అందు బాటులో ఉంటున్న డాక్టర్ సత్య నారాయణ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు. అనంతరం దరువు అంజన్న మాట్లా డుతూ డాక్టర్ సత్యనారాయణ పేద ప్రజలకు చేస్తున్న వైద్య సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వైద్యరత్న అవార్డు ఇచ్చి అభినందించిందని గుర్తు చేశారు.పేదల డాక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ సత్యనారాయణ ఎంతోమంది డాక్టర్లకు ఆదర్శంగా నిలుస్తున్నా డని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికలా ంగుల సంఘం అధ్యక్షు డు ఏసు బాబు, పద్మజ హాస్పిటల్ డైరెక్టర్ మధురిమ, శ్రావణ్ కుమార్, హైకోర్టు లాయర్ సంజన, మాణిక్య చారి, మాధవాచారి , కనకాచారి, రామాచారి, శివాజీ, కనకా చారి, మహేంద్ర ఆచార్యులు, హనుమంతు చారి, మనోహర్ చారి,పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



**అల్వాల్, జూన్ 12 (జనంసాక్షి):** మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలపై 134 డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, సర్కిల్ ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డి ఆధ్వర్య ంలో ఓల్డ్ ఆల్వాల్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- తహసిల్దార్ పురుషోత్తం



**మర్పల్లి జూన్ 12 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మర్పల్లి తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీ డీవో రాజమల్లయ్య, మండల విద్యాధికారి అంజిలయ్య అన్నారు. గురు వారం బడిబాట కార్యక్రమంలో భాగంగా, పాఠశాలల పున ప్రారంభాన్ని పురస్కరించుకొని విద్యా సంవత్సరం ప్రారంభం రోజే సిరిపురం పాఠశాల లో విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుభవిజ్ఞులతో కూడిన ఉపాధ్యాయులతో విద్య బోధించబడుతుందని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆలో చించి తమ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ తుల్జారం, ఏపీవో మధుకర్, పంచాయితీ కార్యదర్శి మహేష్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల,జూన్ 12 (జనంసాక్షి):** ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో చేవెళ్ల కాలే యాదయ్యతో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎమ్మెల్యేతో పార్టీ నాయకులు మర్పల్లి కృష్ణా రెడ్డి తదితరులు ఉన్నారు.

# జూన్ 19న ఐఎఫ్ఎల్ రైట్స్ ఇష్యూ ప్రారంభం

**ఖైరతాబాద్ , జూన్ 12 (జనంసాక్షి) :** ఐఎఫ్ఎల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ నుండి రూ. 49.14 కోట్లు సేకరించడానికి ఆమోదం పొందిందని ఐఎఫ్ఎల్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రక టనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ వస్తువుల , ఎగుమతి, వ్యాపారంతో సహా వ్యవసాయ వస్తువుల వ్యాపారంలో నిమ గ్నమైన ఐఎ ఫ్ఎల్ ఎంట ర్‌ప్రైజెస్ లిమిటెడ్ యొక్క రూ.49.14 కోట్ల హక్కుల ఇష్యూ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ ప్రతాప్ కుమార్ థక్కర్ ఆధ్వర్యంలో జూన్ 19న సబ్‌స్క్రి ప్షన్ కోసం ప్రారంభమై జూన్ 30 వరకు తెరిచి ఉంటుందన్నారు.

### ఈనెల 20 వరకు రైతు భరోసాకుల

# రైతులు దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి పోలప్ప



**బొంరాస్ పేట, జూన్ 12 (జనంసాక్షి):** జూన్ 5 నాటికి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుభరోసా కోసం ఈనెల 20 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పోలప్ప గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం,నూతన పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, సేవింగ్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో రైతు భరోసాడబ్బులు పడుతున్న రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించిన చాకలి శ్రీనివాస్




**దోమ జూన్ 12 (జనంసాక్షి):** మోత్కూరు గ్రామానికి చెందిన బజార్ల వెంక టయ్య ఈరోజు ఉదయం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసు కున్న చాకలి మూలింటి శ్రీనివాస్ అంత్యక్రియల తక్షణ అవసరల తన వం తు సహాయంగా 5000 /- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగించుకోవాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జూన్ 12 (జనంసాక్షి):** అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. గురువారం గాజుల రామారం డివిజన్ ఇందిరానగర్ బి ప్రాంతానికి చెందిన ఎన్ అర్జున్, జీడిమెట్ల డివిజన్ వినాయక నగర్ కాలనీ చెందిన అజీజ్, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ కు చెందిన అశోక్‌ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పథకం మంజూరు చేపించి ఎల్‌వోసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వైద్య అవసరాల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ రామ్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయి, ఇబ్రహీం బేగ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, బోయిని మహేష్, సంధ్యారెడ్డి, శ్రీదేవి రెడ్డి, యాదగిరి, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

### భగత్ వెంకట సాయినగర్

## కాలనీ బాక్స్ కల్వర్ట్ శాంక్షన్



ఉప్పల్ జూన్ 12 (జనంసాక్షి): రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ వాసులకు, కాలనీలో దేవాలయానికి వివిధ కాలనీల వచ్చే భక్తులకి రావడానికి వెళ్లడానికి వచ్చే మార్గం తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీకి ఒక బాక్స్ కల్వర్ట నిర్మాణం చేపించాలని ఎమ్మెల్యే బండారి . దృష్టికి సమస్యను కాలనీవాసులు సర్వ సత్తయ్య యాదవ్,ఏ విజయేందర్ రెడ్డి , గోవింద్ , అశోక్ , శ్రీను, నవీన్, గోపాల్,పరశురామ్, ఐలేష్ యాదవ్, తీసుకురాగా వారు స్వయంగా జోనల్ కమిషనర్ వారిని కలిసి కాలనీవాసుల సమస్యను వివరించి 34 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో బాక్స్ కల్వర్ట సాంక్షన్ చాలా సంవత్సరాలు గా ఇబ్బంది పెడుతున్న కాలనీవాసుల సమస్యను తీర్చినందుకు ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి కాలనీవాసులు ఏ విజయేందర్ రెడ్డి సర్వ సత్తయ్య యాదవ్,ఏ విజయేందర్ రెడ్డి , గోవింద్ , గోపాల్,పరశురామ్, ఐలేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### ముత్తూట్ ఉద్యోగుల

## రివార్డుల కేసులో కోర్టు ఆదేశాలు

ఖైరతాబాద్ , జూన్ 12 (జనంసాక్షి) : ముత్తూట్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.11.92 కోట్ల రివార్డుల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన ఘటనలో తదుపరి దర్యాప్తుకు హాజరు కావాలని నిందితు డిని హైకోర్టు ఆదేశించిందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకట నలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా సస్పెండ్ అయిన థామస్ పి.రాజన్, ముత్తూట్ ఫైనాన్స్‌లో దక్షిణ భారత దేశానికి బిజినెస్ పెర్ఫా ర్మెన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్‌గా గతంలో పనిచేసిన రంజిత్ కుమార్ రామచంద్రన్ ఇద్దరూ ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తు అధికారి ముందు తదుపరి విచారణకు జూన్ నెలలో హాజరు కావాలని కేరళ హైకోర్టు ఆదేశించినట్లు తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాల

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ




అల్వాల్, జూన్ 12 (జనంసాక్షి): దొడ్డి అల్వాల్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యంగా అల్వాల్ సర్కిల్ మహిళా విభాగం అధ్యక్షురాలు వీనస్ మేరీ, లక్ష్మీ జ్యోతి, మల్లెల శివ, బీఎస్ రమేష్, సంజీవ్ కుమార్, కేబుల్ శేఖర్, సాయికుమార్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య



కేశంపేట్, జూన్ 12 (జనంసాక్షి) : ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఇన్చార్జి ఎంఈఓ చంద్రశేఖర్ అన్నారు. పాఠశాలలు ప్రారంభం అవుతుండడంతో బడి బాట కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి గూడా, కొత్తపేట, దత్తాయ పల్లి గ్రామాల పాఠశాలలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. పాపిరెడ్డి గూడ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్‌లను ఇన్చార్జి ఎంపీడీవో కిష్టయ్యతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూపర్ సక్కర్" తో ట్రంక్ లైన్ క్లీనింగ్

- నగరంలోనే తొలి సారిగా సూపర్ సక్కర్ యంత్రంతో వ్యర్థాల తొలగింపు
- రూ.8 కోట్లతో ఉప్పల్ నల్ల చెరువు - రాంరెడ్డినగర్ వరకు పనులు



అశోక్ రెడ్డి సూపర్ సక్కర్ పని తీరును పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా పరమేశ్వర్ రెడ్డికి వివరించారు. సీసీ కెమెరాలతో వ్యర్థా లను స్కాన్ చేసి తొలగించే మెకానిజం ఈ యంత్రం ప్రత్యేకత అని అశోక్ రెడ్డి ,ఎస్‌టిపి సీజీఎం సుజాత తెలిపారు.

ఉప్పల్ జూన్ 12 (జనంసాక్షి): పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరమేశ్వర్ రెడ్డికి, జీహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కి వివరిం చిన వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలో తొలి సారిగా సూపర్ సక్కర్ యంత్రంతో ట్రంక్ లైన్ల పూడికతీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.రూ.8 కోట్ల నిధులతో ఉప్పల్ నల్ల చెరువు - రాంరెడ్డినగర్ వరకు ట్రంక్ లైన్‌లో వ్యర్థాల తొలగింపు పనులను చేపట్టారు. ప్రస్తుతం పనులు నల్ల చెరువు నుంచి దేవేందర్ నగర్ పూర్తయ్యాయి. ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇదే పనుల విషయమై వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని గురువారం కలిశారు. ఈ సంద ర్భంగా ఎండి

# భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు... బడిలో

- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్

నాచారం (జనంసాక్షి) : బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని బాలసంఘం మరియు ఏఐవైఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మల్లాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం - భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్. బాలసంఘం కన్వీనర్ అజీమ్ పాషా లి లు మాట్లాడుతూ మన దేశంలో 14 సంవత్సరాలు లోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయకూడదని బాల కార్మిక వ్యతిరేక చట్టాన్ని 1986లో దేశంలో తీసుకురావడం జరిగిందన్నారు. వారిని నిర్బంధంగా బడిలో చేర్పించాలని.. నిర్బంధ విద్య ప్రవేశపెట్టడం, బాలల పోషణకు, వారి మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే ఆహారాన్ని అందించడం లాంటి చర్యలు చేపట్టడం, వారు చేస్తున్న సంస్థల్లో యజమానుల నుండి పెనాల్టీ రూపంలో వసూలు చేసి బాల కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుటకు అందించాలని చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. రెవెన్యూ, కార్మిక శాఖలు పర్యవేక్షిస్తూ బాల కార్మిక కుటుంబాలలో అవేర్నెస్ తీసుకొస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని వారు అన్నారు. బాలలకు జీవించే హక్కు, విద్యాహక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులు ఉన్నాయని అన్నారు. సామాజిక పరిస్థితులపై మాతృమూర్తులు అవగాహన పెంపొందించుకుని బిడ్డలను సరైన రీతిలో పెంచినప్పుడే శక్తివంతులైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏ సమాజమైతే మానవ హక్కుల్లో భాగంగా బాలల హక్కులకు భద్రత కల్పిస్తుందో ఆ సమాజమే ఉన్నత సమాజమని వారు ఉద్ఘాటించారు. బాల కార్మికులు పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు మూల్యంగా వారి శారీరక, మానసిక పెరుగుదల సక్ర



మంగా ఉండదన్నారు. వారిలో సహజంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు నశిస్తాయని. తల్లితండ్రులు యజమానుల దగ్గర తీసుకున్న అప్పు కోసం పిల్లలని తాకట్టు పెట్టుట వలన వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా పెద్దలు చేయాల్సిన పనుల్లో పిల్లలకు తక్కువ వేతనం చెల్లించి పని చేయించుకోవచ్చని వారిని నియమించుకుంటారని, పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే దీనికి పరిష్కార మార్గం దొరుకుతుందని వారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పౌరులంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, బాబూ రావు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి బాబు, నేతలు ప్రీతం, సంజు, వికాస్ రెడ్డి, ఆఫ్రోజ్, షోయబ్, సమీర్, మోనిన్, అఖిల్, సత్యం, పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నాచారం(జనంసాక్షి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం యేటా ఉచితంగా పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను పంపిణీ చేస్తుంది. ఈ సంవత్సరం పాఠశాలలు పున ప్రారంభమైన రోజున పంపిణీ చేయాలన్న నేపథ్యంలో మల్లాపూర్ డివిజన్, మీర్పేట్ హెచ్. బి. కాలనీ పరిధిలోని మల్లాపూర్, ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో, నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల, సుభాష్ నగర్ ప్రాథమిక పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ డైరెక్టర్ రమేష్ తో కలిసి పంపిణీ చేసిన స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు చాలా మంది మంచి ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారు, వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత పదవులకు ఎదగాలని అన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యతో పాటు, మధ్యాహ్నం భోజనం, పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు, ఉచితంగా అందజేయడం వలన ప్రతి సంవత్సరం చేరికలు గణనీయంగా పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామారావు, ప్రధాన ఉపాధ్యాయులు యాదగిరి రెడ్డి, పద్మారావు, కొండల్ రెడ్డి, జ్యోతిర్మయి, స్థానిక నాయకులు చిగుళ్ల శ్రీనివాస్, ఫైళ్ల ప్రవీణ్, దుర్భీట్ల దయాకర్ రెడ్డి, ఉస్మాన్, నాగరం చంద్రశేఖర్, రమణ, రాజేష్ సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో మోగిన బడిగంట

- విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు అందజేత



బొంరాస్ పేట,జూన్ 12(జనంసాక్షి): వేసవి సెలవుల అనంతరం బొంరాస్ పేట,దుద్యాల మండలాల వ్యాప్తంగా గురువారం పాఠశాల్లలో బడి గంట మోగింది.విద్యార్థులను ఉపాధ్యాయులు పాఠశాలలోకి ఘనంగా ఆహ్వానించారు.అనంతరం తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు.విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు, నోట్ బుక్కులను విద్యార్థులకు ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,పలువురు నాయకులు అందజేశారు.మీ పిల్లల బంగారు భవిష్యత్తు బాగుపడాలంటే ప్రభుత్వ పాఠశాలలో చదివించి నాణ్యమైన విద్యతో పాటు, ఉదయం పూట అల్పాహారం ,మధ్యాహ్నం మధ్యాహ్నం భోజనం అందజేయడం జరుగు తుందన్నారు.ప్రైవేటుకు దీటుగా నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని పలువురు ప్రధానోపాధ్యాయులు అన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన కార్పొరేటర్



హయత్ నగర్, జూన్12 (జనంసాక్షి): హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బడి బాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు ఇందిర అధ్యక్షతన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణను శుభ్రం చేసి ముగ్గులతో అలంకరించి విద్యార్థులను ఆహ్వానించారు. విద్యార్థు లతో తల్లిదండ్రులతో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 - 26 విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేపట్ట బోయే కార్యక్రమాలను వివరించి, విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని వారు సూచించారు. ఉన్నత, ప్రాథమిక, ఉర్దూ పాఠశాల లోని విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పుస్తకాలను, నోటు బుక్స్, స్కూల్ యూనిఫామ్ లను వారు పంపిణీ చేశారు. పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల కు పిల్లల విద్యాభ్యాసంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరుగుతుందని, విద్యార్థిని, విద్యార్థులు అందరూ మంచి విద్య బుద్ధులు నేర్చుకుంటూ వారి తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు, మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఇందిర, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దీన్ దయాల్, ఏఏపిసి చైర్మన్ అమరావతి, ఉపాధ్యాయులు రమ దేవి, గంగాధర్, శ్రీదేవి, సులోచన, డి. శ్రీనివాస్, కె శ్రీనివాస్, పిడి నిర్మల, బీజేపీ నాయకులు వస్పరి వెంకటేష్, జనార్దన్, ఎర్ర శ్రీకాంత్, బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్య తోనే విజయాలు సాధ్యమవుతాయి

- స్పెషల్ ఆఫీసర్ డా.బాబు బేరి
- ఎంపీడీవో అపర్ణ
- గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్



షాబాద్, జూన్ 12(జనంసాక్షి): చిన్నతనం నుండే విద్యపై శ్రద్ధ వహించి చదివితే అవలీలగా విజయాలు సాధించవచ్చు అని స్పెషల్ ఆఫీసర్ డా,, బాబు బేరి, ఎంపీడీవో అపర్ణ, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా వేసవి సెలవుల అనంతరం పాఠశాల పున ప్రారంభం సందర్భంగా మండల పరిధిలోని సర్దార్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అలాగే మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ షాబాద్ హెచ్ డబ్ల్యు పాఠశాల విద్యార్థులకు డా,, బాబు బేరి, ఎంపీడీవో అపర్ణ, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా ప్రభుత్వం అందిస్తున్నా ఉచిత పాఠ్య పుస్తకాలను మరియు ఏకరూప దస్తులను అందించారు. అలాగే హైతాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వసంత ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడి టీచర్లు ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా ప్రాథమిక పాఠశాలలో చేర్పించేటట్లు చొరవ తీసుకోవాలని సూచించారు, విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలోనే అధిక ఉత్తీర్ణత శాతం నమోదు అవుతుందని అన్నారు, తల్లిదండ్రులు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలలకు పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోవింద్, పిఆర్టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామాల మహేందర్ రెడ్డి, సూపరిండెంట్ శారద, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సుశీల, ఎంపీఓ నరసింహులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత ప్రవీణ్ రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని హైతాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్.

# చిన్న తనం నుండి మంచి విద్యాబుద్ధులు నేర్పించాలి

**– కళ్లెం నవజీవన్ రెడ్డి**



హయత్ నగర్, జూన్ 12 (జనంసాక్షి): హయత్ నగర్ డివిజన్‌లోని కుంట్లూర్ రోడ్డు లోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఉచిత పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ ను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, పిల్లలకు చిన్నతనం నుంచే మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు వారు తెలిపారు. పాఠశాలలో ఎలాంటి మౌలిక వసతుల సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని వారు పాఠశాల సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ, సురేష్ కుమార్, ఉపాధ్యాయులు, బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట్, జూన్ 12 (జనంసాక్షి) : యువత చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. మేక గూడా గ్రామానికి చెందిన పసుపుల రాయుడు తెలంగాణ మారాథోన్ 5 కే రన్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించాడు. మాజీ జెడ్పిటిసి విశాల రాయుడును అభినందిస్తూ మెడల్‌తో పాటు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారుడు జాతీయ స్థాయిలో రాణించడం గొప్ప విషయం అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## నేడు ఆర్టీసీ చెంగిచెర్ల

# డిపోలో డయల్ యువర్ డీఎం



బోడుప్పల్ జూన్ 12 (జనంసాక్షి): ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం ఆమే మాట్లాడుతు డిపో పరిధిలోని పలు రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రయాణి కుల సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు శుక్రవారం సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల మధ్య డిపో మేనేజర్ సెల్ 78930 88433 నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

## మంచి ఫలితాలు సాధించి

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

హయత్ నగర్, జూన్ 12 (జనంసాక్షి): ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై, విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతూ ప్రయోజకులవుతారని ఆశిస్తూ, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. "ప్రభుత్వ పాఠశాలలో కృషి చేస్తోన్న ఉపాధ్యాయులు ఎంతో నాణ్యమైన బోధన అందిస్తున్నారు, ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ ఇస్తున్నాయి అని అన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని వారు తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మెరిసిన విద్యార్థులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానో కృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు

# మండలస్థాయి ఎంపిక పోటీలు

**– ఎంఈఓ భాగ్యమణి**

శామీర్ పేట్ (జనంసాక్షి): ఈ నెల 18న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కు మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తాన్నట్లు ఎంఈఓ భాగ్యమణి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంసి పల్లి మండల పరిధిలో 4వ తరగతి విద్యార్థులు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఈ నెల 18న మండల కేంద్రం ఎంసీపల్లి మినీ స్టేడియంలో ఈ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రవేశానికి గాను 01.09. 2016 నుంచి 31.08. 2017 మధ్య కాలంలో జన్మించిన వీరు అర్హులని తెలిపారు. ఎంపిక పోటీలకు వచ్చే విద్యార్థాలు దృవపత్రం, ఆధార్ కార్డు, బోనఫైడ్, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటో లతో 18వ తేదీన ఎంసి పల్లి మినీ స్టేడియంలో ఉదయం 9గం. హాజరు చెప్పారు. మరిన్ని వివరాలకు 918019607642ను సంప్రదించాలని సూచించారు.

# స్పీకర్ సీఎం ఇలాఖలో దళితులపై దౌర్జన్యం

- స్పీకర్ సొంత ఊళ్లో దళితులకు ఆలయ ప్రవేశం నిరాకరణ. వారిపై దాడి
- సీఎం నియోజకవర్గంలో జబర్దస్తీ గా దళితుల పొలంలో నుంచి రోడ్డు
- అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- నిందితులపై చర్యలు తీసుకోకపోతే కొడంగల్‌లో సీఎం ఇల్లు ముట్టడిస్తాం
- కెవిపిఎస్ ప్రజా సంఘాల డిమాండ్




**వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12 (జనంసాక్షి) :** ఇద్దరు అగ్ర నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో దళితులపై దౌర్జన్యం. స్పీకర్ సొంత ఊరులో దళితులకు ఆలయ ప్రవేశం నిరాకరణ. పెండ్లి భరత్ లో దళితులపై దాడి. సీఎం సొంత నియోజకవర్గంలో దళితుల పొలాల్లో నుంచి కాంట్రాక్టర్ జబర్దస్త్ గా రోడ్డు వేశారు. వీటన్నిటిపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన సంబంధిత అధికారులకు ఫిర్యాదు. అయినా నిందితులపై చర్యలు లేకపోవడంతో సీఎం ఇంటిని ముట్టడించడానికి ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సొంత ఊరు బెల్కటూరు లో దళితులకు ఆలయ ప్రవేశం లేదు. దళితులకు గ్రామంలో పూర్తి స్వేచ్ఛ లేదు. పెత్తందారుల కనుసైగల్లో దళితులు నడుచుకోవలసిన గత్యంతరం ఏర్పడింది. గత నెల 18వ తేదీన దళితుడు నవీన్ కుమార్ వివాహం సందర్భంగా భరత్ నిర్వహిస్తే దళితులపై పెత్తందారులు దాడి చేసినట్లు కెవిపిఎస్ ప్రజా సంఘాలు ఆరోపించాయి. ఈ మేరకు నిందితులపై చర్యలు తీసుకోవాలని తాండూరు డిఎస్పి కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కానీ ఇప్పటికీ నిందితులపై కేసు నమోదు చేయకపోవడంతో ప్రజా సంఘాలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి నీ కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత ఊరిలో దళితులపై దౌర్జన్యం జరుగుతున్న అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కల్పించి వారిపై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని స్పీకర్ ఆదేశించాలని వారు కోరారు. అలాగే దళితులపై దౌర్జన్యం కేసును నీరు కారుస్తున్న తాండూరు డిఎస్పి పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లోని పర్సాపూర్ గ్రామంలో దళితుల భూముల్లో నుంచి కాంట్రాక్టర్ జబర్దస్త్ గా రోడ్డు దళితులను ఇబ్బందులకు గురి చేశారని వారు ఆరోపించారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వేస్తున్న నియోజకవర్గంలో దళితులను ఇబ్బందుల గురి చేస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం హేయమైన చర్య అన్నారు. రాజ్యాంగపరంగా దళితులకు ఇచ్చిన హక్కును స్వేచ్ఛను కొందరు అధికారులు కాలరాస్తున్నారు అని వారు విమర్శించారు. సంబంధిత నిందితులపై చర్య తీసుకోకపోతే కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. దళితుల పక్షాన పోరాడుతున్న ప్రజా సంఘాల నాయకులపై పోలీసులు కేసులు వేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా సంఘాల నాయకులపై వేసిన కేసులనుబెషరతుగాఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై వికారాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో కెవిపిఎస్ .సిఐటియు .వ్యవసాయ కార్మిక. రైతు సంఘం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సంఘం. అంబేద్కర్ యువ జన సంఘం. మరికొన్ని ప్రజాసంఘాల నాయకులు మహిపాల్. శ్రీనివాస్ . బుస చంద్రయ్య .బుగ్గప్ప. వెంకటయ్య .నవీన్ కుమార్. రమేష్‌లు ఉన్నారు.

# మదినగూడ ప్రభుత్వ పాఠశాల దుస్థితికి ప్రజాప్రతినిధులే కారణం

- బోయిని మహేష్

**శేరిలింగంపల్లి, జూన్ 12 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధి మదినగూడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న దుస్థితికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, హఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ నిర్లక్ష్య ధోరణి ప్రధాన కారణమని బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమైన రోజున శేరిలింగంపల్లి ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అవ్వడం జరిగిందని, ఇందులో భాగంగానే మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో వర్షపు నీరుచేరి పాఠశాల ఆవరణ అంతా బురదమయం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బోయిని మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం లేచింది మొదలు మీడియాలో కథనాల కోసం పరితపించే ఎమ్మెల్యే, కార్పొరేటర్ తదితర ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి దినపత్రికలలో ఫోటోల కోసం వెంపర్లాడుతుంటారని, ఇది శేరిలింగంపల్లి ప్రాంతానికి పట్టిన దౌర్భాగ్యం అని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన రోజునని పాఠశాలలకు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలుకుతామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మదీనాగూడ పాఠశాలకు వచ్చి విద్యార్థుల అవస్థలను ప్రత్యక్షంగా గమనించాల్సిన అవసరాన్ని ఆయన ఎత్తి చూపారు.



వరద నీటితోపాటు మురుగునీరు సైతం బురదలో కలిసి తీవ్ర మురుగు కంపు కొడుతుందని, ఇలాంటి వాతావరణంలో నిరుపేద వర్గాల ప్రజల పిల్లలు ఎలా విద్యనభ్యసిస్తారో ఎమ్మెల్యే చెప్పాలని బోయిని మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలంటే ప్రభుత్వానికి చుల కన భావన వద్దని, తక్షణమే పరిస్థితిలను సరిది ద్దకుంటే స్థానిక ప్రజలతో కలిసి ఉద్యమించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐజిసిఎస్ఈ పరీక్షల్లో విప్లవాత్మక విజయాలు సాధించిన ఫ్యూచర్ పాత్ వేస్

**శేరిలింగంపల్లి, జూన్ 12 (జనంసాక్షి) :** ఐజిసిఎస్ఈ పరీక్షలో తమ అత్యుత్తమ ప్రదర్శనను కనబరచడం ద్వారా శ్రీ చైతన్య ఫ్యూచర్ పాత్ వేస్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు రికార్డును సృష్టించారు. ఈ క్రమంలో శ్రీ చైతన్య ఫ్యూచర్ పాత్ వేస్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం గురువారం తమ విద్యార్థులు సాధించిన అసాధారణ విజయాలను ఆనందంగా ప్రకటించడం జరిగింది. 3 నుంచి 8వ తరగతి వరకు ఉన్న 24 మంది విద్యార్థులు 10వ తరగతి IGCSE పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసి కొత్త ప్రమాణాలను స్థాపించి చరిత్ర సృష్టించడం ఎంతో హర్షనీయమని యాజమాన్యం ప్రకటించింది. గచ్చిబౌలికి చెందిన 13 ఏళ్ల ఎనిమిదవ తరగతి విద్యార్థిని లక్ష్మి అనిక నృసింహదేవర 10వ తరగతి సంబంధించిన రసాయన శాస్త్రంలో 93% మార్పులు సాధించి ప్రపంచ రికార్డు నెలకొల్పడం ఒక విధంగా దేశానికి ఎంతో గర్వకారణం అని వారు అభివర్ణించారు. తమ పాఠశాల నుండి 80 శాతానికి పైగా విద్యార్థులు 80 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించడం ఒక చారిత్రాత్మక విషయంగా తమ భావిస్తామన్నారు. ఐజిసిఎస్ఈ విభాగంలో పరీక్షకు హాజరైన విద్యార్థులంతా 100% నమోదుతో ఉత్తీర్ణ తను సాధించడం తమ పాఠశాలకు గర్వకారణం అన్నారు. మావరిక్స్ లెర్నింగ్ అప్రోచ్ (ఎం.ఎల్.ఎ) చైల్డ్ ప్రాడజి ప్రోగ్రాం(సిపిపి) విధానం విద్యార్థుల సృజనాత్మకతను మెరుగుపరిచి అభివృద్ధి ని సాధించడంలో కీలకపాత్ర పోషించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమాల ద్వారా పాఠశాల సమయం లోనే ఒత్తిడిలేని విద్యను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారి సామర్థ్యాలను పెంపొందిం చడంపై దృష్టి పెట్టాయని, భవిష్యత్తు మార్గదర్శకుల ను ఆకర్షిస్తూ ఫ్యూచర్ పాతవేస్ గ్లోబల్ స్కూల్ తదుపరి తరం నాయకులను తీర్చిదిద్దడం పై కట్టుబ డి ఉందని విద్యార్థులు తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు ఉత్సాహభరి తమైన వాతావరణాన్ని అందించడమే ఈ పాఠశాల ఉద్దేశం అని వారు పేర్కొన్నారు. శ్రీ చైతన్య ఫీచర్ పాత్ వేస్ డైరెక్టర్ సీమా బొప్పన, చీఫ్ ఆఫ్ అకడమిక్స్ పుష్పవల్లి ఏజిఎం శివరామకృష్ణ నేతృ త్వంలో విద్యార్థులు ఉపా ధ్యాయులు మరియు తల్లి దండ్రులకు ఈ అద్భుత విజయానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తు మరింత ఉండాలని ఆకాంక్షించారు.




## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన మేడ్చల్ ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** కేశవరం ప్రాథమిక పాఠశాలలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని గత ప్రభుత్వంలో సగం విద్యా సంవత్సరం గడిచిన తర్వాత ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు సరఫరా చేసే వారని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా సంవత్సరం మొదలు కాక ముందే విద్యార్థులకు యూనిఫామ్‌లు, పాఠ్యపుస్త కాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు, ప్రస్తుత ప్రభుత్వం అక్షరాస్యతను పెంపొందించడానికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హారిక, టీచర్లు మౌనిక, శిరీష, హసీనా బేగం, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్, మాజీ వార్డ్ మెంబర్ బొమ్మలపల్లి వెంకటేష్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే

- మరమ్మతులకు నోచుకోని యాచారం కందుకూరు రోడ్డు



**యాచారం, జూన్ 12 (జనంసాక్షి):** అసలే వర్షాకాలం చినుకు పడితే చాలు యాచారం కందుకూరు రోడ్డు చెరువును తలపించేలా అధ్వానంగా తయారైంది. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే యాచారం కందుకూరు ప్రధాన ప్రదాన రహదారి దెబ్బతిని గోతులుగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీనికి తోడు ఎత్తుపల్లాలుగా మారిన రోడ్లలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డు పైప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును మరమ్మత్తులు చేయాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలి

- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

**చేవెళ్ల,జూన్ 12 (జనంసాక్షి):** అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డిఓ కి అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ చేవెళ్ల మండల పరిధిలోని వీర్లపల్లి రెవెన్యూ పరిధిలో అనుమతి లేకుండా నడిపిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న త్రిపుర రిసార్ట్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని ఆర్డీవో మేడం గారికి విజ్ఞప్తి చేశారు. ఈర్లపల్లి 111 జీవో పరిధిలోకి వస్తుందని అక్కడ రిసార్టకు ఎలాంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వలేదు. అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు వెంటనే త్రిపుర రిసార్ట్ను సీజ్ చేయాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమ్ సభ్యుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు ఉప్పరి చంద్రశేఖర్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలతో భూమి రిజిస్ట్రేషన్

- రైతు సత్యనారాయణ ఆవేదన

**శంకర్ పల్లి జూన్ 12(జనంసాక్షి):** ఫోర్జరీ సంతకాలతో భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని తన భూమిని తనకు అప్పగించాలని రైతు సత్యనారాయణ అధికారులను కోరుతున్నారు.శంకర్ పల్లి లోని అతిథి గృహంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం గ్రామానికి చెందిన రైతు సత్యనారాయణ 2006లో రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం శేరిగూడ గ్రామంలో సర్వే నంబర్ 119/అ లో 30 గుంటల భూమిని నవరత్నారెడ్డి అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు.కాగా 1995లో శేరిగూడ గ్రామానికి చెందిన మైలారం కిష్టయ్య ఇదే భూమిని పట్లోళ్ల హనుమంతు రెడ్డి పట్లోళ్ల వెంకట్ రెడ్డి, హరి కిషోర్ అనే వ్యక్తులు ఇదే భూమిని కొనుగోలు చేసి ముటేషన్ చేసుకోలేరని తెలిపారు. వారంతా అక్కడ ఒక కంపెనీ వేద్దామని అనుకున్నారని తదనంతరం అనుకోకుండా వాళ్లంతా అమెరికా వెళ్లిపోయారని తెలిపారు. తదనంతరం ఆ భూమికి సంబంధించి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ని పట్లోళ్ల హనుమంత్ రెడ్డి తండ్రి నవరత్నారెడ్డికి 2006లో చేశారని తెలిపారు. ఆ తర్వాత నవరత్నారెడ్డి 30 గుంటల భూమిని 2006 జూన్ నెలలో (సత్యనారాయణ) తనకు విక్రయించాడని తెలిపారు. అయితే అప్పటికే అప్రమత్తమైన మైలారం కిష్టయ్య భూమి ముటేషన్ చేసుకోలేదని తెలుసుకొని తన పేరు మీదనే భూమి ఉందని తెలుసుకొని ఆ భూమిని తన కుమారుడి పేరు మీద చేవెళ్ల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశాడని తెలిపారు. విషయం తెలుసుకున్న తాను(సత్యనారాయణ) కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కోర్టు ద్వారా నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ నోటీసులు తీసుకోకుండా స్పందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం



చేశారు. తనకు న్యాయం చేయాలని సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో మోకిలా పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఫోర్జరీ సంతకాలతో భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిపై అప్పటి చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన రెవెన్యూ పోలీసు, రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

# అంతర్ జిల్లా ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

- **7.50 లక్షల విలువచేసే 15 వాహనాల స్వాధీనం**
- **వివిధ పోలీస్ స్టేషన్ లలో నిందితుడు పై కేసులు**
- **నిందితున్ని పట్టుకున్న పోలీసులకు అభినందనలు**
- **వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడి**

**వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12 (జనంసాక్షి) :** వివిధ జిల్లాలో సంచరిస్తూ అదును చూసి ద్విచక్ర వాహనాలను దొంగిలించే అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ జిల్లా మోటార్ సైకల్ దొంగను అరెస్టు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ ఈ12 న ఉదయం తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ఎండి. సాజీద్, సబ్ ఇన్స్పెక్టర్ క్రైమ్ సిబ్బంది నమ్మదగిన సమాచారం మేర కు విలియం మూన్ చౌరస్తా వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా హైదరాబాద్ రోడ్ నుండి వస్తున్న ఒక వ్యక్తి బైక్‌ని ఆపి , తన బైక్ యొక్క డాక్యుమెంట్స్ అతని వివర ములు అడిగే క్రమంలో అతను బైక్ ని వదిలి పారిపోతుండగా పట్టుకున్నట్లు తెలియ జేశారు . తాండూర్ పోలీసు స్టేషన్ కి తీసుకొని వచ్చి విచారించగా, అతని పేరు బోయిని శ్రీకాంత్ (24) వృత్తి : ఆటో డ్రైవరు కమల్ పూర్ గ్రామము , యాలాల్ మండలంగా గుర్తించినట్లు చెప్పారు.హైదరాబాద్ నగరం లోని వివిద ప్రాంతాలలో మొత్తం 15- మోటార్ సైకిల్ లని దొంగతనం చేసి,10- మోటార్ సైకల్‌లని తాండూర్ మండలం లోని బిజ్వార్ గ్రామస్తులకు అమ్మినట్లు వివరించారు. మరో 4-మోటార్ సైకల్ లని తర్వాత అమ్ముకోవడానికి తన ఇంటివద్ద



దాచి వుంచాడు. మిగిలిన 1-మోటార్ సైకల్ తాను నడుపుతూ పట్టు పడినట్లు తెలియజేశారు. దొంగిలించిన మోటార్ సైకిల్ లలో 5 మోటార్ సైకిల్ సంబందించి తాండూర్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు, సైబరాబాద్ పోలీసు కమిషనరేటు పరిది లోని అల్లాపుర్, చందానగర్ పోలీసు స్టేషన్ లనందు 4 కేసులు నమోదు అయ్యాయని అన్నారు. గతంలో కూడా ఇట్టి నేరస్తుడు యాలాల, కూకట్పల్లి , మియాపూర్, సనత్ నగర్, బంజారాహిల్స్, బాచుపల్లి, చందానగర్ . మాదాపూర్ పోలిసే స్టేషన్ లలో నమోదు అయిన సుమారు 20 కేసులలో జైలుకు వెళ్ళిరావడం జరిగిందని అన్నారు . నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని అన్నారు. చాక చక్యంగా వ్యవహరించి నేరస్థున్ని పట్టుకొని అతని వద్ద నుండి 15- మోటార్ సైకళ్లను స్వాదీనం చేసుకొన్న( విలువఅందజ రూ .7,50,000/-) దొంగతనం కేసులని ఛేదించిన పట్టణ ఇన్స్పెక్టర్ జి . సంతోష్ కుమార్ గారు , సబ్ ఇన్స్పెక్టర్ వ్ల అంజాద్ , షబీల్ అహ్మెద్ లను జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి అభినందించారు.

## ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రాత, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ



**రాజేంద్రనగర్, జూన్12(జనంసాక్షి):** వేసవి సెలవుల అనంతరం తెలంగాణలోపాఠశాలలో పునఃప్రారంభం కావడంతో బడిబాట ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు రాతి, పాఠ్య పుస్తకాలు యూనిఫార్మ్ పంపిణీ చేశారు. నార్సింగ్ మున్సి పాలిటీలోని ఖానాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు రాత పుస్తకాలు ఉచిత యూనిఫాంను ప్రధానో పాధ్యాయులు మధుకర్ రెడ్డి గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్ తలారి ముదిరాజ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీసర్పంచ్ రామేశ్వరం నరసింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నేరస్తుడికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష

- ఎస్సై అబ్దుల్ రావుఫ్

**బొంరాస్ పేట, జూన్ 12 (జనంసాక్షి):** బొంరాస్ పేట మండలం మెట్లకుంట గ్రామానికి చెందిన సమ్మగళ్ళ శేఖర్ జనవరి 16న అదే గ్రామానికి చెందిన ఈడ్గి ఆలమ్మ హొటల్లో షట్టర్ పగలగొట్టి దొంగతనం చేసిన కేసులో అరెస్టు చేశామని ఎస్సై రావుఫ్ తెలిపారు. కేసుకు సంబంధించి గురువారం కొడంగల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ బానోతు శ్రీరాం విచారణ జరిపి నేరస్థుడికి ఆరు నెలలసాధారణజైలుశిక్ష విధించినట్లు వెల్లడించారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలి

- **సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల,జూన్ 12 (జనంసాక్షి):** అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్‌ను సీజ్ చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డిఓ అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ...చేవెళ్ల మండల పరిధి లోని వీర్లపల్లి రెవెన్యూ పరిధిలో అనుమతి లేకుండా నడిపిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న త్రిపుర రిసార్ట్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని ఆర్డీవో మేడం విజ్ఞప్తి చేశారు. ఈర్లపల్లి 111 జీవో పరిధిలోకి వస్తుందని అక్కడ రిసార్టకు ఎలాంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వ లేదు. అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. వెంటనే త్రిపుర రిసార్ట్ను సీజ్ చేయాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమ్ సభ్యుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు ఉప్పరి చంద్రశేఖర్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

### మణికొండ ప్రభుత్వ పాఠశాలలో

## రాత పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ

**రాజేంద్రనగర్, జూన్12(జనంసాక్షి):** విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి లు పేర్కొన్నారు.జూన్ 12న



పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో మణికొండ మండల ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం పూర్తి కావడంతో గురువారం నూతనంగా విద్యార్థులను స్కూల్లో చేర్చుకుని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం ఈ పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు 6వ తరగతి కోసం మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జాయిన్ కావడానికి హై స్కూల్ ధానోపాధ్యాయులు స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను బ్యాండ్ బాజాలతో స్వాగతం పలికి హై స్కూల్లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , మాజీ ఎంపిటిసి రాఘవ రెడ్డి ,అధ్యక్షులు రవికాంత్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్ లక్ష్మి శ్రీ, పాల్గొన్నారు.

### మణికొండలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ

## స్థలాలను భూభారతిలో పరిష్కరిస్తాం

- తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి
- **మణికొండలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు**

**రాజేంద్రనగర్, జూన్12(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ మణి కొండ మర్రిచెట్టు వద్ద తహసిల్దార్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను కాపాడడం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలకు ప్రహరీ గోడ నిర్మించడం ఎవరైనా రైతులు ఉంటే వారికి భూభారతిలో చేర్చి సాగు చేసే రైతులకు రైతు భరోసా వంటి కార్యక్రమాలు వచ్చే విధంగా చూస్తామని ఎమ్మార్వో అన్నారు. మణికొండలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి ఈ యొక్క క్రీడా ప్రాంగణం అన్ని మౌలిక వసతులతో స్థానిక మున్సిపల్ సహకారంతో పూర్తిస్థాయిలో అందుబాటులో తెచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం మణికొండలో వివిధ ప్రాంతాల్లో సందర్శించి ప్రభుత్వ భూములను కాపాడే విధంగా చూస్తామని అన్నారు. స్థానిక నాయకులు మణికొండ శివపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మార్వోకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ , మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , మాజి కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## రైతు భరోసాకు దరఖాస్తులు

**మర్పల్లి జూన్ 12 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ పేర్కొన్నారు. వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం కింద కొత్తగా 2025 జూన్ 5 వరకు కొత్తగా వచ్చిన పట్టేదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు పెట్టుకోవడానికి అవసర మైన పత్రాలతో స్థానిక క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని తెలిపారు. పట్టే దారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకుపాస్‌బుక్‌జిరాక్స్ కాపీలతో దరఖా స్తు ఫామ్ ను సమర్పించాలన్నారు. ఈ నెల 20వ తారీకు వరకే దరఖాస్తులు తీసుకుంటామన్నారు. గతంలో రైతుబంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని తెలిపారు.

